నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

సోమవారం 2 అక్టోబర్ 2023 MONDAY, OCTOBER 2, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12


## నేడు నీలగిరికి మంత్రి కేటీఆర్

జిల్లా కేంద్రంలో పర్యటించనున్న యువ సారథి

ఐటీ హబ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, జంక్షన్లు, పార్కుల ప్రారంభోత్సవం

కళాభారతి, ఉదయం సముద్రం ట్యాంక్‌బండ్, శిల్పారామంతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఎన్‌జీ కళాశాలలో ప్రగతి నివేదన సభ

అన్ని ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

సూర్యాపేటలోనూ ఐటీ హబ్ ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

యువ సారథి, రాష్ట్ర, ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోమవారం నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించనున్నారు. జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. నల్లగొండలో ఐటీ హబ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రోడ్లు, జంక్షన్లు, పార్కులను ప్రారంభించనున్నారు. కళాభారతి, ఉదయం సముద్రం ట్యాంక్‌బండ్, శిల్పారామం, ఎన్‌జీ కళాశాల భవనం, ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్, మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్, తాగునీటి పైపులైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణంతోపాటు పలు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఎన్‌జీ కళాశాలలో నిర్వహించే ప్రగతి నివేదన సభలో ప్రసంగించనున్నారు. మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించగా అధికార యంత్రాంగం అన్ని సిద్ధం చేసింది. మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రజలను, బీఆర్‌ఎస్ శ్రేణులను కోరారు.

*– నల్లగొండ, అక్టోబర్ 1*





సూర్యాపేటలో విప్రహిత బ్రాహ్మణ సదన్ శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు

# నవ నల్లగొండ

## జిల్లా కేంద్రానికి సరికొత్త హంగులు

## ₹1,305 కోట్లతో అభివృద్ధి పనులు

ఐటీ హబ్, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, విశాలమైన రోడ్లు

జిగేల్‌మంటున్న జంక్షన్లు, సెంట్రల్ లైటింగ్ డివైడర్లు

నలువైపులా ఆహ్లాదకరంగా పార్కులు

శరవేగంగా మెడికల్ కాలేజీ, ఎన్‌జీ కాలేజీ భవనాలు

సీఎం కేసీఆర్ దత్తత.. యువనేత కేటీఆర్ ప్రత్యేక పర్యవేక్షణ

జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సంపూర్ణ సహకారం

నల్లగొండను అద్భుతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



విద్యుద్దీపాల అలంకరణలో ప్రారంభానికి సిద్ధమైన నల్లగొండలోని ఐటీ హబ్

ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తతతో నల్లగొండ జిల్లా కేంద్రం రూపురేఖలు మారిపోతున్నాయి. రాష్ట్ర ప్రగతి సారథి కేసీఆర్ మార్గదర్శనం, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక పర్యవేక్షణలో జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సంపూర్ణ సహకారం అభివృద్ధికి తోడైంది. దాంతో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పట్టుదలతో నవ నల్లగొండ ఆవిష్కరణకు అడుగులు వేస్తున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రాన్ని అద్భుతంగా ఆవిష్కరించేందుకు సుమారు రూ.1,305 కోట్లను వెచ్చిస్తున్నారు. ఇప్పటికే పార్కుల ఆధునీకరణతోపాటు జంక్షన్ల అభివృద్ధి పూర్తయ్యింది. హైదరాబాద్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాగా మిగతా ప్రధాన రహదారుల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఐటీ హబ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు సిద్ధమయ్యాయి. మెడికల్ కాలేజీ, ఎన్జీ కాలేజీ, ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్, మర్రిగూడ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కళాభారతి, ఉదయ సముద్రం ట్యాంక్‌బండ్, పట్టణంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థ పనులకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)/నీలగిరి*


మధ్య పేజీల్లో..


సుందరంగా ముస్తాబైన నల్లగొండ డీఈఓ కార్యాలయం వద్ద జంక్షన్





## సీఎం కేసీఆర్ పాలనలోనే బ్రాహ్మణ సంక్షేమం

ఆధ్యాత్మికతను నిలబెట్టడంలో బ్రాహ్మణుల పాత్ర గొప్పది

అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

స్వరాష్ట్రంలోనే ఆలయాలకు పూర్వ వైభవం : దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

సూర్యాపేటలో ఘనంగా విప్రహిత బ్రాహ్మణ సదనం ప్రారంభం

హాజరైన బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రముఖులు


8లో..


ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు భారతదేశమని, హిందూ ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణుల పాత్ర గొప్పదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం దురాజ్‌పల్లి వద్ద రూ.2.50 కోట్లతో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సదనాన్ని ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానవుడికి సంతృప్తి, ధైర్యం లభిస్తుందన్నారు. అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తూ సీఎం కేసీఆర్ ధర్మ పాలన చేస్తున్నారని తెలిపారు. బ్రాహ్మణులకు ఏ దేశంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందని, అర్చక ఉద్యోగులకు అత్యుత్తమమైన వేతన వ్యవస్థ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు కె.వి.రమణాచారితోపాటు పలువురు బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

*– సూర్యాపేట, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)*



తుర్కపల్లిలో లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

## అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

పేదల సొంతింటి కల నెరవేర్చుతున్న సీఎం కేసీఆర్

ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లిలో లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాల అందజేత


2లో..